# చిన్నింటి భాగోతం

కాకాని కమల



ఆ సుశీల
అలా చెప్పుకుని ఇంటి గుట్టుని
మొగుడి వెధ

"ఇది విన్నవా మంగమ్మ ఒదినా. మన వీధి చివర వెంకట్రావు మూడు నెల్ల నుంచి తిన్నగా ఇంటికి రావటం లేదుట. కారణం తెలుసా?" అంది బుగ్గలు నొక్కుకుంటూ రాజమ్మ.

"క్యాంపుల మీద తిరుగుతున్నాడేమో ఒదినా...." అనుమానంగా చూసింది మంగమ్మ.

ఖర్రు ఖర్రు మని దగ్గి చేతులు రెండు గాల్లో తిప్పింది రాజమ్మ. "ఆఁ.... క్యాంపులా వల్లకాడా. వేషాలని కాపాడు కుంటోంది. ఆ మధ్య కొన్నాళ్ళు రాత్రుళ్ళు వచ్చే వాడు కాదుట. ఇప్పుడు పగలు రాత్రి కూడా మకాం అక్క.....డేట! ఎప్పుడో వారానికి ఓసారి ఇంటికొచ్చి పెళ్ళాం పిల్లల్ని చూసి పోతున్నాడుట. అందుకే కాబోలు ఇంటి ముందు బండి కూడా కనపించటం లేదు. నువ్వు గమనించలేదూ?" దీర్ఘం తీసింది రాజమ్మ పడిశం గొంతుతో మళ్ళీ ఒకసారి ఖర్రు ఖర్రు మని దగ్గి వెకిలిగా నవ్వింది.

"అలాగా... అయితే ఇంటికి తిన్నగా ఎందుకు రావటం లేదుట?" ఆరాగా అడిగింది మంగమ్మ.

రాజమ్మ గొంతు తగ్గించి నోటి దగ్గర అరచేతిని పెట్టుకుని రహస్యం చెపుతున్నట్లు అంది "ఎందుకేమిటి? ఎక్కడో చిన్నల్లుందిటగా."

"ఆఁ.... నిజమా? ఇదేం పొయ్యేకాలం ఆ వెంకట్రావుకి. పెళ్ళయి పదిహేనేళ్ళు అయ్యింది. ముగ్గురు పిల్లలు, శుభ్రంగా ఆరు గదుల పెద్ద ఇల్లు వాకిలి పెట్టుకుని మళ్ళీ ఇంకో ఆడది చిన్నిల్లు కావల్సి వచ్చిందా?" మెటికలు విరిచింది మంగమ్మ.

ఒకసారి ముక్కు ఎగబీలుస్తు పడిశం గొంతు సవరించుకుంది రాజమ్మ. "పెడబుద్దులు ఒదినా. కొందరు మగాళ్ళకి తల పండే వయసులో పొయ్యే కాలాలు వస్తున్నాయి. ఇప్పుడు వస్తున్న సినిమాలు మాత్రం ఎలా ఉన్నాయ్? ఆయనకిద్దరు, ఇద్దరు పెళ్ళాల ముద్దుల మొగుడు, ఆవిడా మా ఆవిడే, మా నాన్నకి పెళ్ళి..... అంటు ఇలాంటి సినిమాలు దిక్కుమాలిన చూస్తే మరి ఇలాంటి పెడబుద్దులు కాక ఇంకేమిటి?" అంటూ మళ్ళీ ఓ వెకిలి నవ్వు నవ్వి "వెళ్ళొస్తా ఒదినా. ఆయన ఇంటికి వచ్చే వేళ అయ్యింది. ఆయన ఇంటికి రాగానే నేకనిపించక పోతే ఊరుకోరు. ఒదినా, అన్నట్టు ఈ విషయం సుబ్బమ్మత్తకి కూడా చెప్పు ఒదినా." అంటూ గోడ దగ్గర్నుంచి ఇంట్లోకి వెళ్ళిపోయింది రాజమ్మ.

* * *

"ఇదిగో ఏవండోయ్ సుబ్బమ్మ ఒదిన గారూ! ఇది విన్నారా? మన వీధి చివరి ఆ వెంకట్రావుగారు.... అదే సుశీల మొగుడు....."

"ఆఆ..... తెలిసింది, చిన్నిల్లు పెట్టాడుటగా. బొత్తిగా ఈ ఇంటికి రావటం సుశీల మొఖం చూట్టం మానేశాడుటగా."

"అయితే మీ దాకా వచ్చిందన్నమాట?" మంగమ్మ కళ్ళు తిప్పింది.

"ఆఁ.... రాకుండా ఎలా వుంటుంది? ఆ మెరక వీధి మాణిక్యమ్మ చెప్పింది. ఆ వెంకట్రావు అంత ఘన కార్యం చేశాక నల్గురికి తెలియకుండా ఎలా వుంటుందమ్మా. మూడు నెల్ల నుంచి ఆ వెంకట్రావు తిన్నగా ఇంటికి రావటం లేదుట.

సూట్ కేసులో పెట్టుకుని బట్టలు దుప్పట్లు ఫ్యాను ఇంకా చిన్న చిన్న సామాన్లు టాక్సీలో పెట్టుకుని తీసుకెళ్ళాడుట! వాళ్ళ పనిమనిషి మా పనిమనిషి ఒకరేకదా అదే ఒకసారి గుడి దగ్గర సుశీల కనిపిస్తే అడిగేశానుకూడా?"

"ముఖం మీదే అడిగావన్నమాట."

"ఆహా....."

"ఏమంది?"

"ఏదో పన్ల మీద తిరుగుతున్నాడని మొహం చాటేసింది. కాని సుశీలమ్మ పిల్లలు మా పిల్లలు స్నేహితులు. ఒకే స్కూలు కదా. పసి పిల్లలకి దాపరికం ఏం తెలుస్తుంది. ఏంరా మీ నాన్న కనిపించడం లేదు అని అడిగితే చిన్నింటికి వెడుతున్నాడని చెప్పారుట పిల్లలు" అంది.

"అలాగా! పిల్లలు దేముడు సమానం. వాళ్ళకి అబద్ధాలు ఆడటం రాదు. ఇంతకీ ఆ చిన్నిల్లు ఎక్కడుందో.... ఆ టక్కులాడి ఎవరో.... ఏమన్నా ఆచూకి తెల్సిందా? ఆవిడ్ని వెంకట్రావు పెళ్ళి చేసుకున్నాడంటనా? లేక ఊ....రికే....నే...." సుబ్బమ్మ మూతి విరిచింది.

"ఏమో ఒదినా. ఇంకా ఆ విషయాలేవి బయటికి పొక్కలేదు. ముందు ముందు అన్నీ తెలుస్తాయి. రంకు బొంకు దాగుతాయా ఏమిటి?" వస్తా ఒదినా.

"సరే ఒదినా. నాకు పనుంది. ఎక్కడ చాకిరి అక్కడే వుంది" అంటు వెళ్ళిపోయింది.


"హమ్మయ్య" అనుకుంది గోడ.

* * *

పెళ్ళి పందిరి ముందు ఆటో రిక్షా దిగి లోనికి వస్తున్న జానకమ్మని చూస్తూనే శారద ముఖం

### విధి

హృతిక్ రోషన్‌ను 'మీ సినిమా కెరీర్ ముగిసినట్లేనా అనడిగితే, దేవుడి నిర్ణయం ఎలా ఉంటే అలా జరుగుతుంది. దానికి ఎవరూ ఏం చెయ్యలేరు' అని పెద్ద వేదాంతిలా సమాధానాలు ఇస్తున్నాడు. 'నేను రొమాంటిక్ హీరో రోల్స్ చేసీ, చేసీ అలిసిపోయాను. ఇక నుంచి యాక్షన్, సస్పెన్స్ స్టోరీ లనే చెయ్యాలనుకుంటున్నాను' అని చెబుతున్నాడు. (ఏది ఏమైనా హృతిక్ తీసుకున్నది మంచి నిర్ణయమే కదా?)



వికశించింది. పూలదండలు అల్లుతున్నదల్లా గబగబా లేచి పందిట్లోకి వచ్చింది.


"జానకమ్మక్కయ్యా. బాగున్నావా?" అంది.

"నాకేమే తల్లి. నువ్వెలా ఉన్నావ్? ఎప్పుడైనా ఆ పట్నంలో మా అమ్మాయి నువ్వు కల్సుకుంటున్నారా? లేక దూరాభారాలని.... అయినా ఎవరి పని ఒత్తిడి వారిదనుకో పైగా నీకు ఉద్యోగం....." అంది జానకమ్మ.

జానకమ్మ కూతురు సుశీల, జానకమ్మ కాస్త దూరపు వరస చెల్లెలు శారద వుండేది పట్నంలోనే కాని సుశీల ఇంటికి బాగా దూరంగా ఉంటారు.

స్వగ్రామంలో అన్న కూతురు పెళ్ళికి వచ్చింది శారద. జానకమ్మ అంటే సుశీల తల్లితండ్రులు వుండేది కాడా ఆ గ్రామమే.

"ఈ మధ్య మీ అమ్మాయిని కల్సుకోలేదక్కయ్యా. కాని ఆ నోటా ఈ నోట విషయాలు తెలుస్తున్నాయనుకో. నీకో ముఖ్య విషయం చెప్పాలి. ఒకసారి అలా రా అక్కయ్యా" అంటూ జానకమ్మని చెయ్యి పట్టుకుని పక్కకి తీసుకెళ్ళింది శారద. "నే వచ్చి మూడు రోజులు అయ్యింది అక్కయ్యా. మీ ఇంటికి వద్దామంటే కుదరలేదు. అయితే నీకీ విషయం తెలియదన్నమాట?"




జానకమ్మ కళ్ళు ఎత్తింది. నొసలు మడిచి అడిగింది "ఏం విషయం?"

"అదే..... మీ అల్లుడి విషయం."

"అల్లుడి విషయమా? ఏమిటే తల్లి?" గాభరాగా అడిగింది జానకమ్మ.

"అనవసరంగా గాభరా పడకు అక్కయ్యా. అంత కులాసాలే. కాని కాని....."

"అయ్యో..... ఏమిటే.... తల్లి...."

"సుశీల సంసారం సరిగా లేదని విన్నాను అక్కయ్యా. ఈ మధ్య మీ అల్లుడు తిన్నగా ఇంటి పట్టున వుండటం లేదుట. ఎక్కడో చిన్నిల్లు వుందిట. బట్టలు, ఫ్యాను, బండి.... ఇలాగ ఏవేవో తన సామాన్లు కూడా తీసుకుని వెళ్ళాడుట. పగలు రాత్రి ఇంటికి రావటం లేదుట. నెలకి రెండు మూడు సార్లు వచ్చి వెడుతున్నాడుట. ఇరుగు పొరుగు పని మనిషి అందరూ అంటున్నారు. పిల్లలు కూడా "మీ నాన్న కనిపించటం లేదేం?" అంటే "చిన్నింటికి వెడుతున్నాడు" అని చెప్తున్నారుట మరి ఈ పెళ్ళికి ఎలాగూ వస్తున్నాను కదా నీకు వివరంగా చెప్పచ్చని వూరుకున్నాను. ఈ పెళ్ళి లేకపోతే నీకు ఉత్తరం రాద్దును."

"అలాగా? సుశీలన్నా నాకేం ఉత్తరం రాయలేదే తల్లి. అభిమాన పడిందో ఏమో.... బిడ్డ ఎంత కుమిలిపోతోందో..... నీతో పాటే నేను పట్నం వస్తానే శారదా."

"మేం ఇంకా పదిహేను రోజులు శెలవు పెట్టాం అక్కయ్యా. మా అత్తారింటికి కూడా వెళ్ళాలి. అక్కడ పొలాలు అవి చూసుకోవాలికదా" అంది శారద.

"అలాగా అయితే నేను రేపే పట్నం వెడతానే

వాళ్ళ మీ బావగారికి కోతల సమయం. రావటం కుదరదు. ముందు నేవెళ్ళి అసలు సంగతి ఏమిటో తెలుసుకుంటాను" అంటూ కళ్ళు ఒత్తుకుంది జానకమ్మ.

* * *

ఉత్తరం పత్తరం లేకుండా పొద్దున్నే గుమ్మం ముందు ఆటో దిగుతున్న తల్లిని చూసి ఆశ్చర్యపోయింది సుశీల.

"ఏంటమ్మా. ఇంత హఠాత్తుగా వచ్చావ్. ఉత్తరం రాస్తే బస్టాండుకి మేం ఎవరొన్న వచ్చే వాళ్ళం కదా?"

కూతుర్ని పట్టించుకోకుండా జానకమ్మ బొంగరంలా ఇల్లంతా కలయ తిరిగింది "పిల్లలు ఇంకా నిద్రలేవనట్లుంది" అంది.

"అవునమ్మా. ఇవ్వాళ వాళ్ళకి స్కూలు లేదు శెలవు."

"మరి.....మీ.... ఆయనేడే?"

"ఆయన....ఆ....యన....లేరమ్మా."

"రాత్రి ఇంటికి రాలేదా?"

"ఆ.....ఏ....దో.....క్యాంపు.....పని...."

"మీ ఆయనది క్యాంపు ఉద్యోగం కాదు కదే....సుశీ.... నా దగ్గర అబద్ధం ఆడుతున్నావా? కష్టం వస్తే చెప్పుకునేందుకు కన్న తల్లి కంటె నీకు ఎక్కువ ఎవరున్నారే నీకు...."

"కష్టమా? కష్టమేంటమ్మా నాకు....."

"ఒసే సుశీ. ఇంకా నా దగ్గర దాచకు. నాకంతా తెలిసింది. అల్లుడు ఎక్కడో చిన్నిల్లు పెట్టాడుట కదా. పగలు రాత్రి అక్కడే మకాంవంటగా."

"ఛీ....ఎవరు చెప్పారు. చిన్ని....ల్లు.... నీకెలా తెలిసింది?" అనుమానంగా చూసింది సుశీల.

"మీ ఆయన అంత ఘనకార్యం చేశాక తెలియకుండా వుంటుందా? ఇంతకి ఆ చిన్నిల్లు వ్యవహారం ఏంటి? ఎవత్తే అది?"

"అమ్మా. ముందు నువ్వు ముఖం కడుక్కో. అంతా వివరంగా చెప్తాను."

"కాదు. సంగతి తెలుసుకుంటేగాని పచ్చి గంగ ముట్టను. ఇంతకీ ఎక్కడే ఆ చిన్నిల్లు. ఎవరే అది మీ ఆయన్ని అంతగా బుట్టలో వేసుకుంది. పెళ్ళిగాని చేసుకున్నాడా? అయినా నీకేం తక్కువయ్యిందే? పిండితే పాలు కారేలా ఉన్నావ్, బంగారంలా ముగ్గురు పిల్లలు, లక్షణంగా ఇంత పెద్ద ఇల్లు వాకిలి వుండగా ఇంకో చిన్నిల్లు మీద మోజు పుట్టిందా? వేరే ఆడది ఈ వయసులో నీ మొగుడికి కావల్సి వచ్చిందా? రానియ్యి అల్లుడ్ని. కడిగేస్తాను....." జానకమ్మ వీరంగం చేసింది.

## పాయసం పద్యాలు

### జీవితం 'కెమరా' ఫ్లాష్!

ఇమేజన్ అండ్ ట్రూ!
మధుర మనోజ్ఞ దృశ్యం
కమనీయ వర్ణచిత్రం
ఊహ!
శిశిర ఋతు వృక్షం
విసుగు పుట్టించే వర్షం
వాస్తవం!!

### ఇట్ సో!

బ్రతుకు బండి సాగితే
నల్లేరు మీద నడక!
కారణమేదైనా ఆగితే
డొంకలోని పయనమిక!!

### బీవేర్!

బాధల్లో మనసును రాయి
చేసుకుంటే జీవితం హాయి
అలాకాకుంటే మాత్రం భాయి
బ్రతుకంతా చీకటి రేయి!

### కంట్రోల్ అఫ్ మైండ్!

మనసు గుర్రానికి అవసరం
'మనదైన' కళ్ళెం!
గట్టి రౌతు మనమైతే
గమ్యానికి చేరుతాం!
పట్టు వదిలేస్తే
మురికి కాలువలో తేలుతాం!!

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

తల్లి ఆవేశం చూసిన సుశీల పకపకా నవ్వింది.

"అమ్మా. నీకెవరు ఏం చెప్పారో గాని అంతా తారుమారుగా ఉంది."

"ఇంతకీ మీ ఆయన.... చిన్ని...."

"అమ్మా. ఆయన చిన్నిల్లే పెట్టిన మాట నిజమే. కాని మీరందరూ అనుకునేలాంటి చిన్నిల్లు కాదది. సిటీకీ చాలా దూరంగా ఔట్‌కట్స్‌లో ఘాట్ రోడ్డుకి ఐదారు మైళ్ళ దూరంలో ఆ మధ్య చవగ్గా వున్నాయని మేం చిన్న స్థలం కొన్నాం. మా వారి స్నేహితులు కూడా అక్కడ స్థలాలు కొన్నారు. కొని ఆరేళ్ళు అవుతుంది. అక్కడ కొత్తగా మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కాలేజీలు కడుతున్నారు. ఈ సంవత్సరం నుంచి ఆ కాలేజీలు పని చేస్తాయిట. దాంతో అక్కడ ఇళ్ళ స్థలాలకి డిమాండ్ వచ్చింది. లెక్చరర్సు, స్టూడెంట్లకి ఇళ్ళు అద్దెలకి కావల్సి వస్తాయని అందరూ ఇళ్ళు కడుతున్నారు. ఎవరూ ఆక్రమించుకోకుండా మా స్థలంలో మేము కూడా చిన్నిల్లు కడుతున్నాం. ఇప్పుడు ఈ ఇల్లు ఆరు గదుల పెద్ద ఇల్లు కదా. కాని అక్కడ మూడు గదులతో కడుతున్నాం. చిన్న వంటిల్లు, చిన్న పడక గది, ఒక హాలు అంతే. స్థలం కూడా చిన్నదే. చుట్టూ మొక్కలు పెట్టుకుందుకు కాస్త జాగా వుంది. ప్రహరీగా ఇనప తీగలు చుట్టిస్తున్నాం. మా ఆయన గవర్నమెంట్ ఉద్యోగి. అయినా సైడుగా ఏదో స్నేహితులతో కలిసి వ్యాపారం చేస్తున్నారు. లాభాలు బాగా వచ్చాయి. ఆ డబ్బుతోనే ఇల్లు కడుతున్నాం. అయితే గవర్నమెంట్ ఉద్యోగులు వ్యాపారం చేస్తే ఏదన్నా పై అధికారుల్నుంచి మాట వస్తుందని ఆ విషయం దాచాం. ఆ చిన్నిల్లు నా పేరు మీదే కడుతున్నారమ్మా. పిల్లలు చిన్నవాళ్ళు ఇవేం వాళ్ళకి చెప్పలేదు. నాన్న ఎక్కడికి వెళ్ళారంటే చిన్నింటికి అని చెప్పాను."

"అలాగా!" జానకమ్మ ముక్కు మీద వేలేసుకుంది. సుశీల పకపకా నవ్వింది. "ఇరుగు పొరుగులు గుసగుసలాడుకుంటున్నారని తెలుసు. అయినా ఇంకో ఇల్లు కట్టుకుంటున్నాం అంటే ఏడిచి ఛస్తారని నేను వాళ్ళ వాగుళ్ళ పుకార్లు వినీ విననట్లు ఊరుకున్నాను అంతే. అయితే ఈ విషయం నీ దాకా వచ్చిందన్నమాట" అంది సుశీల మళ్ళీ పకపకా విరగబడి నవ్వుతూ. పెళ్ళయి పదిహేనేళ్ళు అయ్యింది. ముగ్గురు పిల్లలు. పైగా మాది ప్రేమ పెళ్ళి. ఆయన అలాంటి పని చేస్తారని నువ్వు ఎలా అనుకున్నావమ్మా? ఇవాళ పిల్లలకి శెలవు. చిన్నిల్లు మూడు వంతులు కట్టడం పూర్తి అయింది. రోజూ ఇక్కడ్నుంచి వెళ్ళాలంటే కష్టం అని ఆయన అక్కడే వుండి కట్టిస్తున్నారు. ఆఫీసుకి కూడా శెలవు పెట్టారు. మావారి స్నేహితుడికి కారుంది. ఆయన కూడా అక్కడ ఇల్లు కడుతున్నాడు. పదింటికి ఆవిడ పిల్లలు కార్లో ఇక్కడికి వస్తారు. మేం అంతా కల్సి మా చిన్నిల్లు చూడటానికి వెళుతున్నాం. సమయానికి నువ్వు వచ్చావు కదా. చూద్దువుగానిరా. ఏం కడగదల్చుకున్నావో మీ అల్లుడ్ని అక్కడే కడుగు...." అంటు మళ్ళీ పడిపడి నవ్వటం మొదలు పెట్టింది సుశీల.

కూతురు తనని చూస్తూనే గావురుమంటూ అల్లుకు పోతుంది అనుకున్న జానకమ్మకి కూతురు పడి ఫడి నవ్వుతుంటే అంతా ఏదో మాయలా అనిపించి తెల్లమొగం వేసింది.